
అభయ
PRODUCTIONS
ఆంధ్రప్రదేశ్
జానపద
కళా వైభవం
2026
35 జానపద కళారూపాల
ప్రత్యేక సంచిక
జానపద
కళా వైభవం
2026
www.abhayproductions.com
" మన ప్రాచీన కళలను భావితరాలకోసం భద్రపరిచే ప్రయత్నం "

అంకితం

“ ఆంధ్రప్రదేశ్ జానపద కళలను తరతరాలకు అందించిన

ప్రతీ గురువుకు, ప్రతీ కళాకారుడికి,

మన ప్రాచీన సంస్కృతిని ప్రేమించే ప్రతీ హృదయానికి

ఈ సావనీర్‌ను

వినమ్రంగా అంకితం చేస్తున్నాము ”

జానపద కళా వైభవం లక్ష్యం

అంతరించిపోతున్న జానపద కళలను డిజిటలైజ్ చేసి

వెబ్‌సైట్, సావనీర్ ద్వారా డాక్యుమెంట్ చేయడం, సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం.

తద్వారా కళాకారులకు గుర్తింపు, గౌరవం కల్పించడం.

భవిష్యత్ తరాలకు జానపద కళా సంపద విలువ తెలియజేయడం.

జానపద కళా వైభవం



శ్రీ కందుల దుర్గేష్

ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక
సినిమాటోగ్రఫీ శాఖమాత్యులు

జానపద కళలు మన సంస్కృతికి మూలాలు, మన పల్లె జీవన విధానాన్ని, సంప్రదాయాలను, ప్రజల భావోద్వేగాలను తరతరాలుగా సజీవంగా నిలిపిన అమూల్యమైన వారసత్వ సంపద.

కాలానుగుణంగా సమాజంలో మార్పులు వస్తున్నప్పటికీ, మన జానపద కళలను పరిరక్షిస్తూ భావితరాలకు అందించాల్సిన భాధ్యత మనందరిపైనా ఉంది. ఈ కళలను తమ జీవితంలో భాగంగా చేసుకొని కొనసాగిస్తున్న కళాకారులను గుర్తించి గౌరవించడం ఎంతో అభినందనీయం.

ఈ సదుద్దేశంతో అభయ్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న **"జానపద కళా వైభవం - 2026"** ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 35 జానపద కళారూపాలను, కళాకారులను ఒకే వేదికపై గౌరవించడం ఆనందదాయకం.

ఆయా కళారూపాల విశిష్టతను నమోదు చేస్తూ రూపొందించిన ఈ సావనీర్ మన జానపద కళా సంపదను భావితరాలకు పరిచయం చేసే విలువైన ప్రయత్నం గా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను.

ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న శ్రీ టి. ధనుంజయ్ గారికి, అభయ్ ప్రొడక్షన్స్ బృందాన్ని అభినందిస్తూ, కళాకారులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

జానపద కళా వైభవం



తేజస్వి పొడపాటి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక మరియు
సాంస్కృతిక కమిషన్ ఛైర్‌పర్సన్

మన తెలుగు నేల సంస్కృతికి, సంప్రదాయాలకు, గ్రామీణ జీవన విధానానికి జానపద కళలు అద్దం పడతాయి. తరతరాలుగా మన పూర్వీకుల నుంచి వారసత్వంగా వస్తున్న ఆ కళారూపాలు మన సాంస్కృతిక సంపదలో అమూల్యమైన భాగం.

జానపద కళలను తమ జీవితంగా భావించి. ఎన్ని కష్టాలు ఎదురైనా వాటిని కాపాడుకుంటూ, భావితరాలకు అందిస్తున్న కళాకారుల సేవ నిజంగా అభినందనీయం. వారి ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించడం మనందరి బాధ్యత. ఈ నేపథ్యంలో **"జానపద కళా వైభవం - 2026"** కార్యక్రమం ద్వారా 35 జానపద కళా బృందాలను సత్కరించడం ఎంతో అభినందనీయమైన కార్యక్రమం. కళాకారుల ప్రోత్సాహానికి ఇలాంటి కార్యక్రమాలు మరింత జరగాల్సిన అవసరం ఉంది.

ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న అభయ్ ప్రొడక్షన్స్ వారికి నా హృదయపూర్వక అభినందనలు.
జానపద కళలకు సహకరిస్తూ కాపాడుతున్న ప్రతీ కళా హృదయానికి నా నమస్కారములు.

ABHAY PRODUCTIONS

జానపద కళా వైభవం



పూర్వ రాజ్యసభ సభ్యులు

పద్మభూషణ్ అవార్డు గ్రహీత

ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్

ఒక జాతి చరిత్రను తెలుసుకోవాలంటే గ్రంథాలను చదవాలి.
ఆ జాతి హృదయాన్ని తెలుసుకోవాంటే జానపద కళారూపాలను చూడాలి.

కాలంతో పాటు జీవన విధానాలు మారుతున్న ఈ తరుణంలో కనుమరుగయ్యే ప్రమాదంలో ఉన్న
మన కళలను పరిరక్షించడం ఎంతో అవసరం.
ఆంధ్రప్రదేశ్ లో కొన్ని ముఖ్యమైన 35 కళారూపాలను గుర్తించి, వారి ప్రదర్శనలను
ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చిత్రీకరించి భద్రపరచాలనే సంకల్పం అభయ్ ప్రొడక్షన్స్
ధనుంజయ్ చేపట్టిన " జానపద కళా వైభవం " అభినందనీయమైన సాంస్కృతిక ప్రయత్నం.

జానపద కళావైభవం సావనీర్ కేవలం కార్యక్రమ జ్ఞాపికగా కాకుండా, మన జానపద కళాసంపదను
భవిష్యత్ తరాలకు పరిచయం చేసే విలువైన సాంస్కృతిక పత్రంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను.
ఈ కార్యక్రమం లో భాగస్వాములైన కళాకారులకు, కళాభిమానులకు, నిర్వహకులకు నా హృదయపూర్వక అభినందనలు.

జానపద కళా వైభవం



శ్రీ గంటా శ్రీనివాసరావు
ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు
భీమిలి నియోజకవర్గం

మన సంస్కృతికి, ఆచార వ్యవహారాలకు మరియు జీవన విధానానికి ప్రాణవాయువు వంటివి మన జానపద కళలు.
తరతరాలుగా గ్రామీణ జీవన సౌందర్యాన్ని మానవ సంబంధాలను తమ కళారూపాల ద్వారా ప్రదర్శిస్తూ,
మన విశిష్ట వారసత్వాన్ని కాపాడుతున్న కళాకారులు మన సమాజానికి గర్వకారణం.

మారుతున్న కాలానికి అనుగుణంగా అంతరించిపోతున్న అనేక జానపద కళారూపాలను గుర్తించి,
వాటిని పరిరక్షించడంతో పాటు భావితరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది.
ఈ శుభతరుణంలో అభయ్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో శ్రీ టి. ధనుంజయ్ గారు **"జానపద కళా వైభవం - 2026"**
పేరుతో ఆంధ్రప్రదేశ్ కి చెందిన విభిన్న జానపద కళారూపాలను, కళాకారులను ఒకే వేదికపై గౌరవించడం అభినందనీయం.

ఈ వేడుకల సందర్భంగా ప్రచురిస్తున్న ఈ "సావనీర్" మన జానపద కళల గొప్పతనాన్ని రాబోయే తరాలకు తెలియజేసే
ఒక అద్భుతమైన దస్తావేజుగా నిలవాలని ఆకాంక్షిస్తున్నాను.
ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ధనుంజయ్ గారిని వారి టీమ్‌ను
ఈ కార్యక్రమంలో భాగస్వాములైన కళాకారులందరికీ నా హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు.

జానపద కళా వైభవం



శ్రీ ఎమ్.వి. ప్రణవ్ గోపాల్

ఛైర్మన్, వి.ఎం.ఆర్.డి.ఎ

జానపద కళలు మన సంస్కృతికి, చరిత్రకు సజీవ రూపాలు, జానపద కళలకు ఉత్తరాంధ్ర పుట్టినిల్లు.
పండుగలు, జాతరలు వచ్చాయంటే మనకు ముందుగా గుర్తొచ్చేవి మన జానపద కళలు.
తరతరాలుగా మన సంస్కృతిని, సంప్రదాయాలను కాపాడుతూ ప్రజల్లోకి
తీసుకువెళ్తున్న జానపద కళాకారులు మన జీవనాడి.

జానపద కళాకారులకు మన ప్రభుత్వం తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందిస్తోంది.
ప్రజల మన్ననలు పొందుతున్న ఈ కళలను, కళాకారులను మరింతగా ప్రోత్సహించేందుకు
"జానపద కళా వైభవం - 2026" పేరిట కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం.
మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన జానపద కళలను కాపాడుకోవడం,
భావితరాలకు సజీవంగా అందించాల్సిన బాధ్యత మనందరిది.

జానపద కళా వైభవం



శ్రీ ఎమ్. ఎస్. ఎన్. రాజు
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
SRKP గ్రూప్

అభయ్ ప్రొడక్షన్స్ వారు 500 మంది కళాకారులతో 35 జానపద కళారూపాలను చిత్రీకరించి డిజిటలైజ్ చేయడం అనే గొప్ప బాధ్యతను చేపట్టారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు భద్రపరచాలనే సంకల్పం నిజంగా అభినందనీయం, జానపద కళలను పరిరక్షించాలనే ధనుంజయ్ కృషి ఎంతోమంది కళాభామానులకు ప్రేరణనిస్తుంది.

ఈ మహత్తర కార్యక్రమం విజయవంతంగా పూర్తయ్యేలా భగవంతుడు ఆయనకు ఆరోగ్యం, శక్తి, ధైర్యం, మరింత సహకారాన్ని ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.
ధనుంజయ్ కు వారి టీమ్‌కు అభినందనలు.

జానపద కళా వైభవం



శ్రీ వి.వి. రమణమూర్తి
అథినేత, లీడర్ పత్రిక
ఛైర్మన్, రైటర్స్ అకాడమీ

ఆంధ్రప్రదేశ్ జానపదాలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి.
పల్లె ప్రజలు పగలంతా పాలాల్లో కష్టపడి రాత్రి కి తమ శ్రమను మరచిపోయేందుకు
వారి వారి కళల ప్రదర్శనతో సేద తీర్చుకునేవారు. వారి కష్టాలను మరచిపోయేవారు.
ప్రజలను ఆకట్టుకునేవారు.

ప్రస్తుతకాలంలో ఒక్కో జానపదం కాల గర్భంలో కలసిపోతూ వస్తుంది.
జానపదాలను బతికించే బాధ్యతను ప్రభుత్వాలు విస్మరించాయి.
కళాకారులు వారి వారసత్వంగా వస్తున్న కళలను కాపాడుకోవడానికి చస్తూ బతుకుతున్నారు.

ఇలాంటి సమయంలో మిత్రుడు, కళాభిమాని శ్రీ ధనుంజయ్ జానపదాలకు ఊపిరి పోయాలని
ఈ జానపద కళా వైభవం కార్యక్రమం ద్వారా కళలను డాక్యుమెంట్ చేయడం చాలా సంతోషం.
ధనుంజయ్ యజ్ఞ ఫలాలు సృష్టి ఉన్నంత వరకు సమస్త ప్రజలకు చేరువుగా ఉంటాయని గట్టిగా నమ్ముతూ
ధనుంజయ్‌ను వారి టీమ్ ను అభినందిస్తున్నాను.

జానపద కళా వైభవం



శ్రీ చెరువు రామకోటయ్య

Trustee of the Builders Association of India (BAI)

ప్రాచీన కళలను ప్రోత్సాహించడం ఒక అదృష్టం.
మన తాతలు, ముత్తాతలు పూర్వతరాలు మనకు అందించిన మన కళలను
మరోసారి సజీవంగా చూడటం, అందులోని పాత్రలు చేయు నిజమైన
హవభావాలు, భక్తి పారవశ్యం, ఆధ్యాత్మికత ఓ గొప్ప ఆనందం.
జానపద కళారూపాల ద్వారా మన పూర్వగ్రంధాలను కూడా తెలుసుకోగలగటం
ప్రాచీన కళా వైభావానికి ఓ మచ్చుతునక.

దీనికొరకు కృషి చేసిన సోదరులు ధనుంజయ్ గారు
చేయు ప్రాచీన జానపద కళావైభవం ఓ మరపురాని సంఘటన.
ప్రతీ కళారూపాన్ని డాక్యుమెంట్ చేయు విధానం మన భావితరాలకు ఓ మధురమైన జ్ఞాపిక.

జానపద కళా వైభవం



శ్రీ సరగడ చిన్నరెడ్డి

ప్రధాన కార్యదర్శి

నవ చైతన్య కళానాట్య సంక్షేమ సంఘం

అంతరించిపోతున్న జానపద కళలకు జీవం పాయ్యాలనే తపనతో 2003 సం॥ లో
నవ చైతన్య కళానాట్య సంక్షేమ సంఘం స్థాపింపబడి 2000 మంది కళాకారులతో విస్తరించి ముందుకు సాగుతున్నాము.
దేశవ్యాప్తంగా ఎన్నో ప్రముఖ సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఇస్తూ
ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కళాభిమానులు, కళాపోషకులు & మీడియా వారి సహకారంతో
నేటికి 23 సం॥ పూర్తిచేసుకున్నాము .

ఈ తరుణంలో అభయ్ ప్రొడక్షన్స్ వారి ఆధ్వర్యంలో **ఆంధ్రప్రదేశ్ జానపద కళా వైభవం - 2026** కార్యక్రమం ద్వారా
మాలాంటి కళాకారులకు, కళా సంస్థలకు పూర్వపు వైభవం వస్తుందని ఆశిస్తున్నాము.

ఈ కార్యక్రమం ద్వారా మారుమూల గ్రామాలలో జానపదకళలను నమ్ముకుని జీవిస్తున్న పేద కళాకారులకు
ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు, గౌరవం లభిస్తుండడం చాలా సంతోషకర పరిణామం.
ఈ సందర్భంగా ధనుంజయ్ గారికి & వారి టీమ్ కు మా సంస్థద్వారా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాము.



కళను చూడటం ఒక ఆనందం. కళాకారులను గుర్తించడం ఒక బాధ్యత.
మన పల్లెల్లో పుట్టి, తరతరాలుగా కొనసాగుతున్న
జానపద కళలు మన సంస్కృతికి సజీవ సాక్ష్యాలు.
ఎన్నో కష్టాల మధ్య కూడా కళలను కాపాడుకుంటూ వస్తున్న
కళాకారులను చూస్తే వారి కోసం ఏదైనా చేయాలనే ఆలోచనకు రూపమే ఈ

జానపద కళా వైభవం

ఒక కళాకారుడుకి గుర్తింపు లభించినా
ఒక కళారూపానికి కొత్త జీవం వచ్చినా
నా ఈ ప్రయత్నం సార్థకమైనట్టే.

టి. ధనుంజయ్

వ్యవస్థాపకులు, అభయ్ ప్రొడక్షన్స్


ABHAY PRODUCTIONS
PRESENTS
ఆంధ్రప్రదేశ్
జానపద
కళా వైభవం
2026
ఆంధ్రప్రదేశ్ సంస్కృతి - మన జానపద గౌరవం



డిజిటల్ రూపంలోకి మార్చిన

జానపద కళా రూపాలు

తప్పెటగుళ్ళు - కోలాటాలు - పులివేషాలు

తోలుబొమ్మలాట - థింసా నృత్యం

కాళీమాత రూపకాలు - బుట్టబొమ్మలు

కొమ్మదాసరి - పిట్టలదొర - కోయదొరలు - హరిదాసు - సోదెమ్మ

జానపద నృత్యాలు - అమ్మపాట - జాలరి నృత్యం - రైతు వెతలు

కర్రసాము - కత్తిసాము - బృంద కోలాటం

నగర సంకీర్తన - డప్పుడాన్స్ - చెక్కభజన - జానపద గీతాలాపనలు

శివ భాగోతం - బైటోభజనలు - జముకుల కథ - దశవతార పందిరిపాట

జానపద భక్తిగీతం - ప్రత్యేక పిల్లల నృత్యం

జానపద కళా వైభవం - 2026 థీమ్ సాంగ్

జానపద కళా వైభవం

నిర్వహణ :

ధనుంజయ్ - అభయ్ ప్రొడక్షన్స్

9-32-12, ఫ్లాట్ నెం. SF -2

స్వయంప్రభా నిలయం, పిఠాపురం కాలనీ,

మద్దిలపాలెం, విశాఖపట్నం - 530003

ఫోన్ : 98480 64700 9281474700

Gmail : dhanunjaygifts@gmail.com

www. abhayproductions.com

ఆంధ్రప్రదేశ్

జానపద కళా వైభవం

01 తప్పెటగుళ్ళు
Tappeta Gullu



కళా విశేషం

తప్పెటగుళ్ళ బృందానికి ఒక నాయకుడు ఉంటాడు.
ఆ బృందానికి అతడే గురువు.
తాళం, లయ తప్పకుండా వలయాకారంలో తిరుగుతూ ఒక పక్క తప్పెట వాయిస్తూ ఆట పాటలతో రక్తి కట్టించే కళా రూపం.



శ్రీ కృష్ణ యాదవ తప్పెటగుళ్ళ బృందం

కనిమెట్ట గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 8919632036

ఆంధ్రప్రదేశ్

జానపద కళా వైభవం

02 పులి వేషాలు
Puli Veshalu

ABHAY PRODUCTIONS



శ్రీ పైడిమాంబ పులి వేషాల బృందం

ధర్మపురి గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 9652852251

కళా విశేషం

విజయనగరం పరిసర గ్రామాలలో పులివేషాలు ప్రసిద్ధి గాంచాయి . పులి ఆకారం లో రంగులు వేసుకొని , తలకు మాస్క్ తగిలించి భాజాలు మ్రోగుతుండగా దరువులకు అనుగుణంగా అడుగులు వేసే కళారూపం ఇది .



03 తోలుబొమ్మలాట
Tholu Bommalata



శ్రీ నటరాజ నిలయం ,చర్మ చిత్రకళా ప్రదర్శన కమిటీ

కాకినాడ

ఫోన్ - 9441709516

కళా విశేషం

2000 సంవత్సరాల నాటి ప్రాచీన కళారూపం ఈ తోలు బొమ్మలాట . మేక, జింక చర్మాలతో తయారు చేసిన తోలు బొమ్మలను ఉపయోగించి భారత, రామాయణ గాథలను చెప్పే కళారూపం .



04 కోలాటం
Kolatam



కళా విశేషం

రామాయణ గాథలను పాడుతూ . . కోలాలతో
విన్యాసాలు చేస్తూ ప్రేక్షకులను అలరించే కళారూపం.



జై దుర్గా భవాని కోలాట బృందం

సుంకర పేట గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 9000052549

05 కాళీమాత రూపాలు
Kalimata Rupalu



కళా విశేషం

కాళికా వేషాలు ధరించి డప్పుల దరువులకు అనుగుణంగా అడుగులు వేస్తూ చేతిలో త్రిశూలం, మెడలో కపాలాలు ధరించి భయంకరమైన చూపులతో రాక్షస సంహారం చేస్తున్నట్లు నటించే కళారూపం.



శ్రీ దుర్గాదేవి కాళీమాత డాన్స్ గ్రూప్
ధనాలపేట గ్రామం - విజయనగరం జిల్లా
ఫోన్ - 9963964260

06 డప్పు డాన్స్
Dappu Dance



కళా విశేషం

చర్మంతో తయారు చేసిన డప్పును వాయిస్తూ,
గ్రామంలో చాటింపులకు, పెళ్ళిలకు, గ్రామదేవత పండగలకు,
విన్యాసాలు చేసే కళారూపం.



శ్రీ శ్రీ అప్పన్నమ్మ తల్లి గ్రూప్

పెదపాడు గ్రామం - శ్రీకాకుళం జిల్లా

ఫోన్ - 9640305104

07 బైటో భజన
Baito Bhajana



కళా విశేషం

సంప్రదాయ దుస్తులు ధరించి రాముడు, కృష్ణుడు, శివుడు, సాయిబాబా వంటి దేవీదేవతలను స్తుతిస్తూ, భక్తి పాటలు పాడుతూ, తన్మయత్వం పొందుతూ, ప్రేక్షకుల్లో భక్తి భావాన్ని పెంపొందించే కళారూపం.



శ్రీ సత్య సాయి బృందం

నారాయణపురం గ్రామం - పార్వతీపురం మన్యం జిల్లా

ఫోన్ - 8985819825

ఆంధ్రప్రదేశ్

జానపద కళా వైభవం

08 ధింసా నృత్యం
Dhimsa Dance



కళా విశేషం

విశాఖ జిల్లా పాడేరు, అరకు ప్రాంతాలలో గిరిజన మహిళలు గుంపుగా చేసే సామూహిక సంప్రదాయ నృత్యం.
ఒకరినొకరు జట్టుగా పట్టుకొని వలయాకారంగా డాన్స్ చేసే కళారూపం .



సన్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్

మధురవాడ - విశాఖపట్నం

ఫోన్ - 9849912049

09 జాలరి నృత్యం
Jaalari Nrutyam



కళా విశేషం

మత్స్యకారుల జీవన విధానాన్ని, వారి కష్టాలను ప్రతిబింబించే నృత్య రూపకం. ఇందులో పడవ నడపడం, వల విసరడం, చేపలు పట్టడం వంటి అభినయాలు ఉంటాయి. సముద్రంలో ఉండే ఆటుపోటులను జీవితానికి అన్వయించే కళారూపం.



నవచైతన్య కళా నాట్య సంక్షేమ సంఘం

తాటితూరు గ్రామం - విశాఖపట్నం జిల్లా

ఫోన్ - 9618799704

10 నగర సంకీర్తన
Nagara Sankeerthana



కళా విశేషం

గ్రామాలలో పుణ్య దినాలలో భక్తులు వేకువజామున లేచి శుభ్రమైన బట్టలు కట్టుకొని భగవంతుడిని, భక్తులను మేలుకొలుపుతూ పాటలు పాడే కళారూపం.



శ్రీ రామ నగర సంకీర్తన భజన బృందం

సురవరం గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 8125139246

11 శివ భాగోతం
Shiva Bhagotham



కళా విశేషం

దీనిని దశావతార పాట అని కూడా అంటారు. గంగా వివాహం అనే పాటను శివుడు, పార్వతి, గంగ వంటి పాత్రలతో మృదంగం వాయిస్తూ, హార్మోనియం, తాళాలు వాయిస్తూ పాటకు అనుగుణంగా నృత్యం చేస్తారు .



శ్రీ శ్రీ కొండపోలమ్మ శివ బాగోతం బృందం

బంగారు వలస గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 7702288370

13 తప్పెటగుళ్ళు
Thappeta Gullu



కళా విశేషం

తప్పెటగుళ్ళు బృందానికి ఒక నాయకుడు ఉంటాడు.

ఆ బృందానికి అతడే గురువు.

తాళం, లయ తప్పకుండా వలయాకారంలో తిరుగుతూ ఒక పక్క తప్పెట వాయిస్తూ ఆట పాటలతో రక్తి కట్టించే కళా రూపం.



శ్రీ చిన్ని కృష్ణ యాదవ్ తప్పెట గుళ్ళు బృందం

కోటిపల్లి గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 8790108889

12 జముకుల కథ
Jamukula Katha



కళా విశేషం

జముకుల వాయిద్యాన్ని వాయిస్తూ, జానపద కథలను పాటల రూపంలో వివరిస్తూ, పాత్రల సంభాషణలు మరియు హావభావాలతో ప్రేక్షకులను అలరించే సంప్రదాయ జానపద కళారూపం.



శ్రీ శ్రీ కొండపోలమ్మ జముకుల బృందం

బంగారు వలస గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 7901070948

14 బుట్ట బొమ్మలు
Butta Bommalu



శ్రీ దుర్గాదేవి బుట్టబొమ్మలు డాన్స్ గ్రూప్

ధనాలపేట గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 9963964260

కళా విశేషం

వెదురు, పేడ , వగైరాలతో తయారు చేసిన ఈ బుట్ట బొమ్మలు నాదస్వరం ఊదుతున్నట్టు బొమ్మల కదలికలు ఉంటాయి . బొమ్మలను తయారు చేసి అందులో మనుషులు దూరి డప్పు దరువులకు అనుగుణంగా అడే కళారూపం.



15 కర్ర సాము
Karra Samu



కళా విశేషం

గ్రామ దేవత ఉత్సవాలలో, డప్పుల దరువులకు అనుగుణంగా కర్రలు తిప్పుతూ ఒకరినొకరు సాము చేస్తూ పైచేయి సాధించడానికి ప్రయత్నించే కళా రూపం.



శ్రీ సంతోషిమాత కర్రసాము బృందం

తాలాడ గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 8464910115

16 కత్తిసాము
Kathisamu



కళావిశేషం

గ్రామ దేవత ఉత్సవాలలో, డప్పుల దరువులకు కత్తిని తిప్పుతూ ఎదుటి వ్యక్తి కొట్టే దెబ్బలను డాలు, కత్తితో అడ్డుకుంటూ పడుకునే వ్యక్తి పొట్టపై కొబ్బరికాయ, నిమ్మకాయ అరటిపండు, లాంటి వాటిని చాకచక్యంగా కత్తితో ముక్కలు చేసే కళా రూపం.



శ్రీ పైడిమాంబ జానపద కళాబృందం

ధర్మపురి గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 9849766251

17 రైతు వెతలు
Rythu Vethalu



కళా విశేషం

రైతుల జీవితాల్లో పడే కష్టనష్టాలను వివరిస్తూ . వర్షం కోసం ఎదురుచూపులు , పంట చేతి కి వచ్చేటప్పుడు ఆనందం కళ్ళకు కట్టినట్లు నృత్య రూపకం గా చూపించే కళా రూపం.



నవచైతన్య కళానాట్య సంక్షేమ సంఘం

తగరపువలస గ్రామం - విశాఖపట్నం జిల్లా

ఫోన్ - 9618799704

18 పిట్టలదొర
Pittaladora



కళా విశేషం

చేతిలో కర్ర తుపాకీ, నెత్తిన టోపీ, చిరిగిన కోటు వేసుకొని హాస్యమైన చతురోక్తులు విసురుతూ. అంతర్జాతీయ విశేషాలుతో స్థానిక విషయాలు జోడించి గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను నవ్వించే కళా రూపం .



నవచైతన్య కళానాట్య సంక్షేమ సంఘం
తగరపువలస గ్రామం - విశాఖపట్నం జిల్లా
ఫోన్ - 8978009347

19 దశావతార పందిరి పాట

Dashavatara pandiri pata



కళావిశేషం

ఒకప్పుడు పందిరిలో ఈ కళను ప్రదర్శించుట వలన దీనిని పందిరి పాటగా పిలుస్తాము . దీనిని దశావతారాలు పాట అని కూడా పిలుస్తాము . ముగ్గురు వ్యక్తులు మృదంగం, హార్మోనియం, తాళాలు వాయిస్తూ గంగా వివాహాన్ని పాడుతూ నృత్యం చేసే కళా రూపం .



జై దుర్గా భవాని కళా నాట్య మండలి

రేవిడి వెంకటాపురం గ్రామం - విశాఖపట్నం జిల్లా

ఫోన్ - 9704840313

20 చెక్క భజన
Chekka Bhajana



కళా విశేషం

పంచెకట్టు, చేతిలో చెక్కలను ఉపయోగిస్తూ కాళ్లకు మువ్వలు కట్టుకొని, పదిహేను మంది వరకు బృందంగా ఏర్పడి వలయాకారం లో గురువు పాడే పాటకు అనుగుణంగా అడుగులు వేస్తూ భారత, రామాయణ గాథలను పాడే కళా రూపం.



శ్రీరామ చెక్కభజన బృందం

పెదవేమలి గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 8297950938

ఆంధ్రప్రదేశ్

జానపద కళా వైభవం

21 కొమ్మ దాసరి
Komma Dasari

ABHAY PRODUCTIONS



కళావిశేషం

టోపీ ధరించి చేతిలో తాళాలు, టోపీకి వెనుక కొమ్మలను తగిలించుకొని కొమ్మ దాసరి వచ్చాడప్పో అంటూ తాళాలు కొట్టుకుంటూ వినోదపరచి యాచన చేసే కళా రూపం



శ్రీ జగన్మాత కళా సంక్షేమ సేవా సంఘం

రామజోగిపేట - విశాఖపట్నం జిల్లా

ఫోన్ - 7569447695

22 తప్పెటగుళ్ళు
Thappeta Gullu



శ్రీకృష్ణ తప్పెటగుళ్ల కళాబృందం

తాలాడ గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 9959890692

కళా విశేషం

తప్పెట గుండును గుండెకు కట్టుకొని, కాళ్లకు గజ్జలు, రంగు రంగుల చెడ్డీలు, బనియన్లు ధరించి 10 నుండి 15 మంది గుంపుగా ఏర్పడి ఆట పాటలతో ప్రదర్శిస్తారు . శ్రీ కృష్ణుడు జననం, శశిరేఖ పరిణయం వంటి భారత రామాయణ గాథలు పాడుతూ నృత్యం చేసే కళా రూపం.



23 కోలాటం
Kolatam



కళావిశేషం

ఒకే రంగు కలిగిన వస్త్రాలను ధరించి కోలలను
ఉపయోగించి రామాయణం లోని లవకుశ వంటి
ఘట్టాలను లయబద్ధంగా
అడుగులు వేస్తూ ఆడే కళారూపం.



శ్రీ కనకదుర్గ కోలాట బృందం

కొటారిబిల్లి గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 9032464225

24 జానపద గజల్
Janapadha Ghazal



గజల్ వినోద్ గీతాలాపన

శ్రీరంగరాజపురం - పార్వతీపురం మన్యం జిల్లా
చినమరికి గ్రామం
ఫోన్ - 9704482547

కళా విశేషం

రెండు పంక్తులు చరణాలుగా ఉన్న ద్విపద రూపాన్ని గానం చేస్తూ కంజీర వాయిస్తూ తన పాటతో ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేసే కళా రూపం .



ఆంధ్రప్రదేశ్

జానపద కళా వైభవం

25 జానపద నృత్యం
Janapadha Nrutyam

ABHAY PRODUCTIONS



కళా విశేషం

హుషారైన ప్రాచీన జానపద పాటలు పాడుతూ,
పాటలకు అనుగుణంగా నృత్యం చేస్తూ ప్రదర్శించే
కళా రూపం



ఎస్.లాస్య మరియు ఎస్.లహరి బృందం

తాటితూరు గ్రామం - విశాఖపట్నం జిల్లా

ఫోన్ - 9618799704

26 కోలాటం
Kolatam



కళా విశేషం

రామాయణ గాథలను పాడుతూ . . కోలాలతో
విన్యాసాలు చేస్తూ ప్రేక్షకులను అలరించే కళారూపం.



వడ్డ పోలమ్మ తల్లి మహిళా కోలాట బృందం

గంట్యాడ గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ - 9949730309

కళా విశేషం

భక్తి గీతాలు, ఆధ్యాత్మిక గీతాలు , దైవ నామాలు స్తుతించి భక్తి మార్గాన్ని చూపే కళా రూపం.



శ్రీ భరణి రత్నశ్రీ ఇవటూరి
పి.ఎమ్. పాలెం - విశాఖపట్నం జిల్లా
ఫోన్ : 9912209780



శ్రీమతి గోవిందు వెంకట గౌరీ లక్ష్మి
గరివిడి గ్రామం - విజయనగరం జిల్లా
ఫోన్ : 9347723120



శ్రీ కొండా శంకర రావు
మంగమారి పేట - విశాఖపట్నం జిల్లా
ఫోన్ : 9966401771



గుడ్ల తేజ
పట్టుపురం గ్రామం - శ్రీకాకుళం జిల్లా
ఫోన్ : 9642275594

28 అమ్మ పాట
Amma Pata



కళా విశేషం

మానసిక ఎదుగుదల లేని పిల్లలతో ప్రత్యేకంగా అమ్మ గొప్పతనాన్ని వివరిస్తూ రూపొందించిన కళా రూపం.



హిడెన్ స్ప్రాట్స్ స్పెషల్ స్కూల్

ఎమ్. వి.పి. కాలనీ - విశాఖపట్నం

ఫోన్ : 9885837635

29 జానపద గీతాలు
Janapadha Geethalu



కళావిశేషం

ప్రాచీన జానపదాలైన పాలం పాటలు, శ్రామికపాటలు
ఆడమగ కలసి బృందంగా ఏర్పడి
పాడుతూ ఉండే కళారూపం.



నవచైతన్య కళానాట్య సంక్షేమ సంఘం
తాటితూరు గ్రామం - విశాఖపట్నం జిల్లా
ఫోన్ : 7386255300

32 జానపద నృత్యం
Janapadha Nrutyam



శ్రీ రాజేశ్వరి బృందం

సురవరం గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ : 8125139246

కళా విశేషం

హుషారైన ప్రాచీన జానపద పాటలు పాడుతూ,
పాటలకు అనుగుణంగా నృత్యం చేస్తూ ప్రదర్శించే
కళా రూపం



30 బైటో భజన
Bhaito Bhajana



శ్రీ రామ అభయాంజనేయ భజన బృందం

ఆరిలోవ - విశాఖపట్నం

ఫోన్ - 9603725217

కళా విశేషం

పల్లె గ్రామాలలో రామ మందిరంలో గుంపుగా కూర్చొని మద్దెలు, తాళాలు, హార్మోనియం వాయిస్తూ భక్తి పాటలు, ఆధ్యాత్మికంగా భజన చేసే కళారూపం.



31 కోయదొరలు
Koyadhoralu



కళా విశేషం

అంబ పలుకు , జగదంబ పలుకు , బెజవాడ కనక దుర్గమ్మ పలుకు కుర్రో కుర్రు అంటూ హుషారుగా మనుష్యుల ముఖ కవళికలు పట్టి జ్యోతిష్యం చెప్పే కళా రూపం.



నవచైతన్య కళానాట్య సంక్షేమ సంఘం

తగరపువలస గ్రామం - విశాఖపట్నం జిల్లా

ఫోన్ - 8978009347

33 బైటో భజన
Bhaito Bhajana



కళా విశేషం

పల్లె గ్రామాలలో రామ మందిరంలో గుంపుగా కూర్చొని మద్దెలు, తాళాలు, హార్మోనియం వాయిస్తూ భక్తి పాటలతో ఆధ్యాత్మికంగా భజన చేసే కళారూపం .



ఉత్తరాంధ్ర నవచైతన్య శ్రీరామ భజన బృందం

ఏనుగులవలస గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ : 9908312895

34 సోదమ్మ
Sodhamma



కళా విశేషం

సోది చెపుతానమ్మ . . జరిగేది చెబుతాను, జరగబోయేది చెబుతాను. ఉన్నది ఉన్నట్టు చెప్తాను అంటూ రాగాలు తీస్తూ. జాతకం చెప్పేటట్టు ఉండే కళా రూపం.



నవచైతన్య కళా నాట్య సంక్షేమ సంఘం
తగరపువలస - విశాఖపట్నం జిల్లా
ఫోన్ - 8978009347

35 బైటో భజన
Baito Bhajana



కళా విశేషం

సంప్రదాయ దుస్తులు ధరించి రాముడు, కృష్ణుడు, శివుడు, సాయిబాబా వంటి దేవీదేవతలను స్తుతిస్తూ, భక్తి పాటలు పాడుతూ, తన్మయత్వం పొందుతూ, ప్రేక్షకుల్లో భక్తి భావాన్ని పెంపొందించే కళారూపం.



శ్రీ వేణుగోపాలస్వామి భజన బృందం

చెల్లూరు గ్రామం - విజయనగరం జిల్లా

ఫోన్ : 8790944764

జానపద కళారూపాలను ఈ QR స్కేన్ చేసి వీడియో రూపంలో చూడండి

Scan this QR Code to Watch All the Performances

www.abhayproductions.com


THANK YOU FOR YOUR VALUABLE SUPPORT

Respected

Sri Ganta Srinivasa Rao Garu

Your gracious presence and invaluable support made







"JANAPADA KALA VAIBHAVAM – 2026"

a truly memorable and successful celebration.

HEARTFELT THANKS

Dear Suman Garu

For your invaluable support and encouragement towards

“JANAPADA KALA VAIBHAVAM – 2026”







POSTER LAUNCH



www.abhayproductions.com

TEAM WORK







AWARD

UNVEILING BY
THE HONOURABLE GUESTS

SOUVENIR BOOK RELEASE

The Souvenir Book of "Janapadha Kala Vaibhavam – 2026"
was ceremoniously released by our distinguished guests.



MEMORABLE MOMENT

“JANAPADA KALA VAIBHAVAM – 2026”

VMRDA THEATRE - VISAKHAPATNAM



MEMORABLE MOMENTS

“JANAPADA KALA VAIBHAVAM – 2026”













జానపద కళా వైభవం - 2026 థీమ్ సాంగ్

MEMORABLE MOMENTS

“JANAPADA KALA VAIBHAVAM – 2026”









THANK YOU

FOR YOUR GREAT SUPPORT!







MEMORABLE MOMENTS

“JANAPADA KALA VAIBHAVAM – 2026”



ఆత్మీయ కృతజ్ఞతలు

శ్రీ చెరువు రామకోటయ్య గారు

జానపద కళా వైభవం విజయానికి

మీరు అందించిన ప్రోత్సాహానికి హృదయపూర్వక ధన్యవాదాలు.

ఆంధ్రప్రదేశ్ జానపద కళా వైభవం 25 ఆగస్టు 2026 ధనుంజయ్ - అభయ్ ప్రొడక్షన్స్



ఆత్మీయ కృతజ్ఞతలు

శ్రీ వి.వి.రమణ మూర్తి గారు

జానపద కళా వైభవం విజయానికి

మీరు అందించిన ప్రోత్సాహానికి హృదయపూర్వక ధన్యవాదాలు.

ఆంధ్రప్రదేశ్ జానపద కళా వైభవం 25 ఆగస్టు 2026 ధనుంజయ్ - అభయ్ ప్రొడక్షన్స్



ఆత్మీయ కృతజ్ఞతలు

శ్రీ ఎమ్.ఎస్.ఎస్. రాజు గారు

జానపద కళా వైభవం విజయానికి

మీరు అందించిన ప్రోత్సాహానికి హృదయపూర్వక ధన్యవాదాలు.

ఆంధ్రప్రదేశ్ జానపద కళా వైభవం 25 ఆగస్టు 2026 ధనుంజయ్ - అభయ్ ప్రొడక్షన్స్



ఆత్మీయ కృతజ్ఞతలు

శ్రీ జి.వి. రామచంద్ర రావు గారు

జానపద కళా వైభవం విజయానికి

మీరు అందించిన ప్రోత్సాహానికి హృదయపూర్వక ధన్యవాదాలు.

ఆంధ్రప్రదేశ్ జానపద కళా వైభవం 25 ఆగస్టు 2026 ధనుంజయ్ - అభయ్ ప్రొడక్షన్స్

MEMORABLE MOMENTS

“JANAPADA KALA VAIBHAVAM – 2026”



















A TRIBUTE TO OUR FOLK ARTISTS

జానపద కళాకారులకు అభినందన పురస్కారాలు

“జానపద కళా వైభవం – 2026”



















A TRIBUTE TO OUR FOLK ARTISTS

జానపద కళాకారులకు అభినందన పురస్కారాలు

“జానపద కళా వైభవం – 2026”



















A TRIBUTE TO OUR FOLK ARTISTS

జానపద కళాకారులకు అభినందన పురస్కారాలు

“జానపద కళా వైభవం – 2026”



















A TRIBUTE TO OUR FOLK ARTISTS

జానపద కళాకారులకు అభినందన పురస్కారాలు

"జానపద కళా వైభవం – 2026"



















A TRIBUTE TO OUR FOLK ARTISTS

జానపద కళాకారులకు అభినందన పురస్కారాలు

"జానపద కళా వైభవం – 2026"





















34 జానపద కళా రూపాల్ని నిక్షిప్త పర్చిన అభయ్ ప్రొడక్షన్స్

అభినందించిన కళాకారులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్, జూలై 21: మన ప్రాచీన కళల్ని భావితరాలకు అందించే ప్రయత్నంలో భాగంగా, కళాకారుడి ప్రతిభను గ్రామం దాటి ప్రపంచానికి చేర్చాలనే కార్యక్రమానికి 'అభయ్ ప్రొడక్షన్స్' శ్రీకారం చుట్టింది. దీంతో 34జానపద కళా రూపాలతో పాటు వాటిని నిక్షిప్తం చేయడానికి షూటింగ్ కార్యక్రమం పూర్ణా మార్కెట్ దరి కాంతి థియేటర్‌లో నిర్విరామంగా కొనసాగింది. పూసపాటి రేగ, కోటిపల్లి నుంచి తప్పెటగుళ్ళు, చెల్లూరు నుంచి బైటోభజన, పెదవేమలి గ్రామం నుంచి చెక్కభజన, తాటితూరి నుంచి ఆంధ్ర జాలరి నృత్యం, ఉత్తరాంధ్రే కాకుండా, ఇతర జిల్లాలు నుంచి నగర సంకీర్తన, కాళీమాత రూపాలు, బుట్టబొమ్మలు, తోలుబొమ్మలాటలు తదితర 34 జానపద కళా రూపాల్ని నిక్షిప్తం చేశారు. ఈ కార్యక్రమం అభయ్ ప్రొడక్షన్స్ టి. ధనంజయ్ సారధ్యంలో సాగింది. వ్యాఖ్యాతలుగా టి. ధనంజయ్, హేమాంజలి వ్యవహరించారు. కార్యక్రమానికి, రైటర్స్ అకాడమీ టీం మేడా మస్తాన్ రెడ్డి, ఎస్.ఫణిస్వామి, దీవ్యేరావు, ఇమంది ఈశ్వరరావు, సీహెచ్ చిన సూర్యనారాయణ తదితరులు పాల్గొని సహకరించారు.



500 జానపద కళాకారుల సమక్షంలో కళా వైభవం

శ్రీకాంతి థియేటర్‌లో సందడి చేసిన కళాకారులు

మంచి కార్యక్రమం చేపట్టారని ధనంజయ్‌ను కొనియాడిన వక్తలు







అనుదిన వార్త

RN: NO :APTEL /2014/55286
ఆంధ్రుల ఇంటిలో సమగ్ర తెలుగు దిన పత్రిక
సంపుట : 14 సంచిక : 264, శ్రీకృష్ణ పురి, ఏలూరు. ఫోన్ 9848361728 బుధవారం - 22 - జూలై - 2026, పేజీలు : 8 వెల : 1/-

ఆంధ్రప్రదేశ్ జానపద కళావైభవాన్ని ఘనంగా నిర్వహించిన అభయ్ ప్రొడక్షన్స్ ధనుంజయను అభినందించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



అనుదిన వార్త.: విశాఖపట్నంలోని పూర్ణా మార్కెట్ రోడ్డులోని క్రాంతి థియేటర్ వద్ద అభయ్ ప్రొడక్షన్స్ అధినేత ధనుంజయ అధ్వర్యంలో నిర్వహించిన "ఆంధ్రప్రదేశ్ జానపద కళావైభవం--2026" కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని నిర్వాహకులను అభినందించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన 500 మందికి పైగా కళాకారులు 32 రకాల జానపద కళారూపాలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. ఆంధ్రప్రదేశ్ సంప్రదాయాలు, సంస్కృతి, జానపద కళల వైభవాన్ని ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ ప్రదర్శనలు విశేష ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా జానపద కళలను భావితరాలకు పరిచయం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన డాక్యుమెంటరీని పలువురు ప్రముఖులు ప్రశంసించారు. కళలు, కళాకారులను ప్రోత్సహించే ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఎంతో అవసరమని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొంటూ, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అభయ్ ప్రొడక్షన్స్ ధనుంజయను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన కళాకారులు, కళాభిమానులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



THANK YOU

FOR YOUR GREAT SUPPORT!

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

ఘనంగా జానపద కళావైభవం

ఏయూ ప్రాంగణం: అంతర్జాతీయ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని అభయ్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో సిరిపురం బాలల ప్రాంగణంలో మంగళవారం 'ఆంధ్రప్రదేశ జానపద కళా వైభవం-2026' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 35మంది జానపద కళారూపాల బృందాలకు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు. ఇదే వేదికపై జానపద కళారూపాల ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటు సావనీర్‌ను ఆవిష్కరించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఫిల్మ్ సెన్సార్ బోర్డు పూర్వ సభ్యులు జీవీ రామచంద్రరావు, చెరువు రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



కళాకారులతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తదితరులు

సాక్షి

ON HD

పల్లె కళలకు పట్టాభిషేకం

అలరించిన జానపద వైభవం



కళాకారులను సత్కరిస్తున్న అతిథులు

బీవీ రోడ్డు: అంతర్జాతీయ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని అభయ్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో సిరిపురంలోని వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో ఆంధ్రప్రదేశ్ జానపద కళా వైభవం-2026 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 35 ప్రసిద్ధ జానపద కళారూపాల బృందాలు, సుమారు 700 మంది కళాకారులను అభినందన పురస్కారాలు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా జానపద కళారూపాలకు సంబంధించిన ప్రత్యేక వెబ్‌సైట్, సావనీర్‌ను ప్రముఖులు ఆవిష్కరించారు. కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథులుగా మాజీ రాజ్యసభ సభ్యులు, పద్మభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి జీవీ రామచంద్రరావు, ఎస్ఆర్ కేపీ గ్రూప్ చైర్మన్ ఎం.ఎస్.ఎన్. రాజు, సీనియర్ జర్నలిస్ట్ వీవీ రమణమూర్తి, తెలుగు పౌరాణిక పద్యనాటక కళాకారిణి మంగాదేవి తదితరులు పాల్గొన్నారు. కళారంగానికి విశేష సేవలందించిన పలువురు ప్రముఖులను నిర్వాహకులు ప్రత్యేక పురస్కారాలతో సత్కరించారు.కార్యక్రమానికి హాజరైన సుమారు 700 మంది జానపద కళాకారులకు జీవీ రామచంద్రరావు భోజన సదుపాయాలు కల్పించారు. కళాకారుల పట్ల ఆయన చూపిన ఔదార్యాన్ని అతిథులు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాచీన జానపద కళలను పరిరక్షిస్తున్న కళాకారులకు తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా అండగా నిలుస్తానని తెలిపారు. ఈసందర్భంగా జీవీ రామచంద్రరావును అతిథులు సత్కరించారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ట్రస్టీ చెరువు రామకోటయ్య చీఫ్ కస్టోడియన్‌గా, మేడా మస్తాన్‌రెడ్డి ఆహ్వాన కమిటీ తరపున వ్యవహరించారు. ధనుంజయ్-అభయ్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల కళాకారులు ప్రదర్శించిన జానపద సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ABN ఆంధ్రజ్యోతి

ON

ఘనంగా జానపద కళా వైభవం



భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మాజీ ఎం ఏయార్లగడ్డ లక్ష్మీప్రసాద్‌తో బహుమతులు, ప్రశంసా పత్రాలు అందుకున్న కళాకారులు

సిరిపురం, ఆగస్టు 25(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వీఎంఆర్‌ఏ చిల్డ్రన్స్ థీటర్‌లో ఏర్పాటు చేసిన జానపద కళా వైభవంగా ఘనంగా జరిగింది.

గ్రామీణ ప్రాంతానికి చెందిన 35 ప్రసిద్ధ జానపద కళారూప బృందాలు, కళాకారులు హాజరై, తమ కళా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. కళాకారులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మాజీ రాజ్యసభ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాచీన కళలను పరిరక్షించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కళాకారులకు ఎప్పటికీ ఆదరణ ఉంటుందని, తమ కళా ప్రతిభకు మరింత వదునుపెట్టేలా సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఘనంగా జానపద కళావైభవం

ఏయూ ప్రాంగణం: అంతర్జాతీయ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని అభయ్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో సిరిపురం బాలల ప్రాంగణంలో మంగళవారం 'ఆంధ్రప్రదేశ జానపద కళా వైభవం-2026' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 35మంది జానపద కళారూపాల బృందాలకు పురస్కారాలు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు. ఇదే వేదికపై జానపద కళారూపాల ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటు సావనీర్‌ను ఆవిష్కరించారు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఫిల్మ్ సెన్సార్ బోర్డు పూర్వ సభ్యులు జీవీ రామచంద్రరావు, చెరువు రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



కళాకారులతో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తదితరులు

విశాఖలో ఘనంగా 'ఆంధ్రప్రదేశ్ జానపద కళా వైభవం - 2026'

జానపద కళాకారులకు వెన్నుదన్నుగా ఉంటాం: జీవీ రామచంద్రరావు -ఘనంగా పురస్కారాల ప్రదానం, సావనీర్ ఆవిష్కరణ



విశాఖపట్నం, ప్రభాతవార్త

అంతర్జాతీయ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకుని అభయ్ ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో సిరిపురంలోని వుడా చిల్డ్రన్స్ థియేటర్‌లో "ఆంధ్రప్రదేశ్ జానపద కళా వైభవం - 2026" వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 35 ప్రసిద్ధ జానపద కళారూపాల బృందాలు, సుమారుగా 700మంది కళాకారులకు అభినందన పురస్కారాలు, ప్రశంసా పత్రాలు, మెమెంటోస్, ముఖ్య అతిథులు చేతుల మీదుగా అందజేశారు. ఇదే వేదికపై జానపద కళారూపాల ప్రత్యేక వెబ్‌సైట్‌తో పాటు సావనీర్ బుక్‌ను ప్రముఖులు ఆవిష్కరించారు.



నాటకాలు, జానపద కళలకు ప్రోత్సాహం మన బాధ్యత

- ఏపీలో ఉన్నంతి మంది కంటాక్టు ప్రదానం
- అంతర్జాతీయ జానపద దినోత్సవ వేడుకలో పాల్గొన్న ఏపీ గవర్నర్ సుమన్



విశాఖలో ఘనంగా 'ఆంధ్రప్రదేశ్ జానపద కళా వైభవం - 2026'

జానపద కళాకారులకు వెన్నుదన్నుగా ఉంటాం: జీవీ రామచంద్రరావు

ఘనంగా పురస్కారాల ప్రదానం, సావనీర్ ఆవిష్కరణ

THANK YOU

FOR YOUR GREAT SUPPORT!

SRK Infra Projects Pvt.Ltd.

VMRDA
FACE OF CHANGE

శ్రీ కాంత A/C

good print happens here.

SATYA ENTERTAINERS
PH: 9960640247

జీవీ రామచంద్ర రావు గారి పుట్టిన రోజు సేవా కార్యక్రమాలు

జయకళా నికేతన్

Sri Venkata Lakshmi's
ధాన్యరాజు సూపర్‌మార్కెట్

Raju Photography & Event Planners
92466 03086

LOKESH'S S.S.S.
SILVER JUBILEE TOGETHER
SARADA SWARA SANGAMAM

SCALE UP.co

DHANUNJAY
AWARDS & GIFTS
29
YEARS OF TRUST
Ph : 9281 47 47 00

మీ సహకారానికి హృదయ పూర్వక ధన్యవాదాలు

సహకారం
శ్రీ ఎన్.ఆర్.కె. రెడ్డి
శ్రీ ఎం.ఎస్.ఎన్. రాజు
శ్రీ జి. రామచంద్రరావు
శ్రీ దాలిరాజు
శ్రీ కె. వెంకటేశ్వరావు
శ్రీ కె. లోకేశ్వర రావు
ప్రింట్ స్పాట్

టీమ్ లీడర్స్
శ్రీ మేడా మస్తాన్ రెడ్డి
శ్రీ ఎస్. చిన్న రెడ్డి
శ్రీ చిన్నసూరి
శ్రీ ఫణిస్వామి
శ్రీ డి.ఆర్.కె. రావు
శ్రీ బి. నరసింహరావు
శ్రీమతి సి.హెచ్. పద్మావతి

టెక్నికల్ టీమ్
డైరెక్షన్ : సత్యా మద్దెల
స్టిల్స్ : సూరు రాజు (రాజు స్టూడియో)
ఎడిటింగ్ : పి. శ్యామ్ కుమార్(SFX STUDIO)
వాయిస్ ఓవర్ : సంతోష్ (MEDIA FX NETWORKS)
ఇన్ఫర్మేషన్ : బద్రి కూర్మారావు
కెమెరా : డి. హరి
మిక్సింగ్ : బాలకృష్ణ
మేకప్ : ప్రసాద్
ఆర్ట్ : పి. ఏడుకొండలు

మీడియా టీమ్
SCALE UP.co
జి. సాయి మోహన్
కె. షణ్ముఖి
సాయి జస్వంత్
యశ్వంత్



టీమ్ లీడర్స్
బి. దినేష్ మాస్టార్ (కొరియోగ్రఫీ)
ఆర్.కె. సింగ్ (ఆర్టిస్ట్)
జి. శ్యామ్ సాయి
కె. శివాజీ
యు. వరలక్ష్మి
డి. రమణమ్మ
జి. పవన్
జి. సునీత

టీమ్ లీడర్స్
ఇలిపిల్లి శ్రీరాములు నాయుడు మాస్టారు
బైపిల్లి సూర్యనారాయణ
జి. రమణ
పిల్లి వీర్రాజు
అట్టాడ లక్ష్మినాయుడు

వాలంటీర్స్
ఎస్. శ్రీను
బి. రామకృష్ణ
డప్ప ప్రసాద్
ఎస్. రవి కుమార్
బి. తవుడు
పడాల గంగులు
పి. సురేష్
బూర్జి కోటేశ్వరరావు
శారద
ఎమ్. లలిత
పి. చిలకమ్మ

వాలంటీర్స్
పాటుపు రెడ్డి శంకర్రావు
పాటుపు రెడ్డి వెంకటరమణ
జి. రాము నాయుడు
మీసాల సత్యమమ్మ
ఎ. ఉదయ్ భాస్కర్
బి. చింతయ్య
లెంక రమణ
అరవింద్
బి. లలిత
చెల్లూరు లక్ష్మి

జానపద కళా వైభవం థీమ్ సాంగ్
రచన : శ్రీ రాంభట్ల నృసింహశర్మ గానం : శ్రీ గజల్ వినోద్

వ్యాఖ్యాతలు
ధనుంజయ్ హేమాంజలి

www.abhayproductions.com

18 ఏళ్ళుగా కళ, సాంస్కృతిక సేవలతో ముందుకు వెళ్తున్న అభయ్ ప్రొడక్షన్స్ ప్రయాణం























18 ఏళ్ళుగా కళ, సాంస్కృతిక సేవలతో ముందుకు వెళ్తున్న అభయ్ ప్రొడక్షన్స్ ప్రయాణం






























అభయ్ ప్రొడక్షన్స్ నిర్మించిన చిత్రాలు





















THANK YOU
www.abhayproductions.com
www.dhanunjayawards.com